
'బుధ'



**అది 3000 ఏ.డి.**

'సృష్టి - ప్రతిసృష్టి' పోరాటంలో బ్రహ్మ ఓడిపోయి శాస్త్రవేత్తలే గెలిచిన రోజులు. అధికశాతం మనుషులు టెస్ట్‌ట్యూబ్ బేబీలుగానో, క్లోనింగ్‌వల్లో, ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ ద్వారానో, ఇతర లైంగికేతర ప్రక్రియల్లో పుట్టినవారే.

మనుషుల మధ్య యాంత్రికత నూటికి నూరుశాతం చోటుచేసుకుంది. అన్ని భాషలలోని నిఘంటువులలో 'స్పందన'కు చెందిన అనేక పదాలు తొలగి పోయాయి.

రామ్‌ప్రసాద్ 'గామా రమాదేవి' అయింది. గామా అన్నది శాస్త్రవేత్త పేరు. అది ఇంటిపేరు అయింది. రామ్‌ప్రసాద్ తమ్ముడు నూతన్ బీటావాణి అయింది. బీటా అన్నది ప్రొఫెసర్ పేరు.

అందరి ఇళ్ల పేర్లు సైంటిస్టుల పేర్లుగా, లాబొరేటరీ పేర్లుగా మారాయి. గోత్రాలకు బదులుగా శాస్త్రపరికరాల పేర్లు వచ్చాయి.

"యూ కెన్ సీ యువర్ ఇష్యూ!" శాస్త్రవేత్త

బీటా పంపిన మెసేజ్ వినిపించింది బీటావాణి చేతికి ఉన్న పేజర్‌లాంటి పరికరం.

"హుర్రే! ఐ బికేమ్ డామీ!" గట్టిగా అరిచింది బీటావాణి.

"కంగ్రాట్స్!" అంది గామా రమాదేవి.

* * *

"నూతన్! పత్రికలవారికి ఈ విషయం తెలియనీకు - నీ జన్యుకణాలు చాలినన్ని సేకరించాను. ఇంకో గంటలో నీకు సెక్స్‌మార్పిడి జరుగుతుంది. అప్పుడు నీ పేరు 'బీటావాణి' - రైట్. స్త్రీగా మారిన నెలరోజుల తర్వాత తిరిగి నీనుండి జన్యుకణాలు తీస్తాను. పురుషుడిగా ఉన్నప్పటి జన్యుకణాలు, స్త్రీగా ఉన్నప్పటి జన్యుకణాలు రెంటినీ ఫలదీకరణము చెందించి పిండాన్ని అభివృద్ధి చేస్తాను. నీకు గర్భం మోసే ఓపిక లేదని అంటున్నావు. డోన్ట్ వర్రీ! గర్భం మోయడానికి అద్దెకు చాలామంది ఇప్పటికే నా దగ్గర రిజిస్ట్రేషన్ చేయించు కున్నారు. 'ఫాస్ట్ ఫీడింగ్' వల్ల, అర్టిఫిషియల్ 'డే అండ్ నైట్స్' వల్ల, భ్రమలకు లోను చేయడం వల్ల పిండం మూడు నెలలకే తొమ్మిదినెలల పిల్లగా ఎదుగుతుంది. నీ బేబీని నీకు ఇస్తాను!" ప్రొఫెసర్ బీటాగారు అన్నారు.

"థాంక్యూ, ప్రొఫెసర్!" అన్న బీటావాణి మనసులో ఎంతో సంతోషం చోటు చేసుకుంది.

'తన బేబీకి ఎలాంటి అవలక్షణాలూ రావు. స్త్రీగా, పురుషుడిగా ... తనే మమ్మీగా, తనే డాడీగా ... అంటే తనే డామీగా ఉండగలడు. డైవర్స్‌లు, అనవసరమైన టేక్‌కేరింగ్, డిటెక్షన్‌లు తగ్గుతాయి లైఫ్‌లో. తనకు అవసరమైన హ్యూమన్ స్పేర్ పార్టులు అన్నీ తన బేబీ నుంచి తీసుకోవచ్చు. మరో పాతికేళ్ల తర్వాత మరో బేబీ ద్వారా అవసరమైన హ్యూమన్ స్పేర్ పార్టులు తను అమర్చు కోవచ్చు. అహ్హాహ్హా! జస్ట్ పోస్ట్‌పోనింగ్ ది డెత్' అనుకుంటూ బయటపడ్డాడు నూతన్ ..... అదే బీటావాణి.

* * *

"గుడ్ మార్నింగ్, ప్రొఫెసర్ బీటా!" బీటావాణి విష్ చేసింది ప్రొఫెసర్‌ను.

"హియర్ ఈజ్ యువర్ బేబీ - బేబీ బీటారాణి!"

"గుడ్‌మార్నింగ్, డామీ!" బీటారాణి తన డామీకి విష్ చేసింది.

"గుడ్‌మార్నింగ్!" తిరిగి విష్‌చేసింది బీటావాణి.

"హియర్ ఆర్ సమ్ ఇన్‌స్ట్రక్షన్స్...!" ప్రొఫెసర్ బీటా ఒక ఫ్లాపీ అందించాడు బీటావాణికి.

* * *

బీటావాణి, గామారమాదేవి ఈవెనింగ్ టీ సిప్ చేస్తున్నారు.

బీటారాణి కంప్యూటర్‌లో హిస్టరీ స్టడీ చేస్తోంది.

"డామీ! క్లోనింగ్ లేకుండా, సైంటిస్టులు లేకుండా చాలా ఏళ్లకిందే మనుషులు పుట్టారట కదా! హూ ఈజ్ విష్ణు ... బ్రహ్మ ...?" అనుమాన నివృత్తికోసం అడిగింది మీటారాణి.

"కమ్ హియర్! గతంలో ఐ థింక్ ... పంతొమ్మిది వందల తొంభైఆరు సంవత్సరంలో మొదటిసారిగా క్లోనింగ్ వల్ల గొర్రె పిల్ల పుట్టింది. బట్ దేర్ వాజ్ విష్ణు. విష్ణు బొడ్డులోంచి ఫ్లవర్ వచ్చి, బ్రహ్మ పుట్టాడు. బ్రహ్మ ఈజ్ నొ ఆల్సో క్రియేటింగ్! బ్రహ్మ ఈజ్ ఎ గ్రేట్ సైంటిస్టు వితవుట్ లాబొరేటరీ.

"దేర్ వర్ డెమన్స్. ఒక్కొక్క బ్లడ్ డ్రాప్‌తో ఒక్కొక్కడు... సేమ్ షేప్


NEW IMPROVED **Bioline**®

WHITE PETROLEUM JELLY I.P.



మీ చలికాల చర్మ రక్షణ. మీ పెదవులకు.

ఈ చలికాలంలో మీచర్మానికి బయోలిన్ రక్షణ కల్పించండి. దీని అనమాన త్రివిధ చర్మ రక్షణ చర్య మరియు పోషణల సూత్రము, సహజంగా శరీరంలో ఉదయించే నూనెలను తిరిగి సంపూర్ణవంతము చేసి మీచర్మాన్ని మృదువుగాను, నున్నగాను మరియు మెరిసేలా చేస్తుంది. చలితో నిండిన శీతకాలపు అన్ని నెలల్లోను.




*Stockists capable of van sales and involved in general distribution can contact or write to us at:* BIOPHARM LABORATORIES, PB # 2091, Bangalore 560 020. Tel: 080 3365884, 3314439. Fax: 080 8392568.

everest/Blr/BL/97/099/L

**ఆ తండ్రి** పిల్లలకు అక్కరలేదు!
**ఆ పిల్లలు** తండ్రికీ అక్కరలేదు!
ముసలితనంలో, ఆదర్శాల ముసుగులో ఆ తండ్రి వెతుక్కున్న పరిష్కారం? దానికి ఓ యువకుడు **చెప్పిన సమాధానం!**

# తలుపు తెరచిన మనుషులు!

**రంగనాయకమ్మ** రచన ధారావాహికంగా
**త్వరలో!**

పుట్టేవాడు. సైంటిస్ట్ దూర్వాస... విత్ హిజ్ హెయిర్ ... యు నో ... హి చాంటెడ్ మంత్ర ... రిమూవ్డ్ హిజ్ హెయిర్... క్రియేటెడ్ డెమన్!

"పార్వతి - వైఫ్ ఆఫ్ శివ క్రియేటెడ్ గణపతి విత్ సున్నిపిండి. షి ట్రాన్స్ ప్లాంటెడ్ ఎలిఫెంట్స్ హెడ్ టు హిమ్ ... గ్రేట్ మైక్రో సర్జరీ.

"గాంధారీ గేవ్ బర్త్ విత్ హర్ జైగోట్ కట్ ఇన్ టు హండ్రెడ్ పీసెస్. ఈచ్ పీస్ ఎ కౌరవ!

"సీతా - వైఫ్ ఆఫ్ లార్డ్ రామా బార్న్ ఫ్రమ్ అర్త్. యూనో ... ద్రౌపది కేమ్ ఫ్రమ్ ఫైర్! వన్ మాన్ గేవ్ బర్త్ టు అనదర్ ఫ్రమ్ హిజ్ థై!

"కమ్!" అంటూ చేతికి గ్లౌస్ వేసుకుని బీటారాణి భుజంపై చేయి వేసింది బీటావాణి ఆప్యాయంగా.

"డామీ! ఒక్కసారి ముట్టుకోవా, గ్లౌస్ తీసి ..." విలవిలలాడింది బీటారాణి మనసు.

ప్రొఫెసర్ బీటా ఇచ్చిన ఫ్లాపీ కంప్యూటర్‌లోకి ఆటోమేటిక్‌గా ఫీడ్ అయి, 'డోన్ట్ టచ్!' అని వార్నింగ్ వినిపించింది. బీటారాణి దూరంగా జరిగింది.

"ఏమిటిది? ప్రొఫెసర్ చెప్పినదాని ప్రకారం నీవు బేబీని టచ్ చేయద్దు! బేబీ స్పేర్ పార్టులు నీకు సరిపోవాలని ... డీప్‌ఫ్రిజ్‌లో ఉండి నీ వయసు పదేళ్లు తగ్గించుకున్నది మరిచిపోయావా? బీటా ప్రొఫెసర్ ఏమన్నారు ... విఠలాచార్య మూవీలో లాగా ఒక్కో డెమన్ రెండు మూడు ... అలా టెన్ డెమెన్లు అయిపోయి అన్నీ కలిసిపోతాయి చివరకు. సేమ్ టెక్నిక్ ... బీటారాణి నీలో కలిసిపోతే..... మీ మధ్య ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫర్ ఉండరాదు. కనీసం మూడడుగుల దూరం ఉండాలి!" వార్నింగ్ ఇచ్చింది గామా రమాదేవి.

బీటారాణికి అర్థమైందల్లా ఒకటే ... తన హ్యూమన్ స్పేర్ పార్ట్స్ కోసమే తన డామీ తనను తన కేర్‌లో ఉంచుకుందని. "హుఁ! పూర్వకాలంలో మమ్మీ డాడీలే నయం. ఎవరో ఒకరు కిస్ చేసేవారు! డామీ డౌన్! డౌన్!" గట్టిగా అరిచింది బీటారాణి.

బీటావాణికి కోపం వచ్చింది. లేజర్‌గన్‌తో బీటారాణిని కాల్చబోయింది. అంతలో ప్రొఫెసర్ బీటా చెప్పింది గుర్తొచ్చింది - "బీటారాణి మరణిస్తే ఆ రెజొనెన్స్ కారణంగా నీవు కూడా మరణించవచ్చు!" బీటావాణిలో ప్రేమాను రాగాలు మొదలయ్యాయి.

"గెట్ లాస్ట్! గెట్ ఎవే!" వాలెట్‌లోని కంప్యూటర్ వార్నింగ్ ఇచ్చింది.

బీటావాణికి మదర్ ప్రెషర్ జబ్బు వచ్చింది. బీటారాణిలో అఫెక్షన్ ప్రెషర్ జబ్బు ముదిరింది. బ్లడ్ ప్రెషర్, కాన్సర్, ఎయిడ్స్ నయం చేయగలిగారు. కానీ మదర్ ప్రెషర్, అఫెక్షన్ ప్రెషర్‌ను తగ్గించడానికి నేచర్‌క్యూర్‌గా పెళ్లి ... పిల్లల్ని కని పాలివ్వడం అన్నవి సూచించారు శాస్త్రవేత్తలు.

"కూల్ డౌన్! రిలాక్స్!" గామా రమాదేవి ఇద్దర్నీ సముదాయించింది.

మదర్ ప్రెషర్ తగ్గించుకోగలదు పెళ్లి చేసుకుని బేబీ వాణి ... అయితే ఆ ప్రెషర్ తగ్గించడానికి బీటారాణికి పెళ్లి చేసి తన హ్యూమన్‌స్పేర్‌పార్ట్స్ పోగొట్టుకోగలదా బీటావాణి??

* * *

"అయాం ఆల్ఫారాజు!" పరిచయం చేసుకున్నాడు గ్రూమ్.

"అయాం బీటారాణి!" అంది బీటారాణి.

"షటప్! పెళ్లి నీకు కాదు, నాకు! అయాం బీటావాణి ... ది బ్రైడ్!" బీటావాణి పరిచయం చేసుకుంది.

బీటావాణి, బీటారాణి ఒక్కలా ఉంటడం చూసి, బీటావాణి డీప్ ఫ్రిజ్ ద్వారా వయసు తగ్గించుకుందని, బీటారాణి హ్యూమన్ క్లోనింగ్ ద్వారానో, కాంబినేషన్ ప్రక్రియల ద్వారానో పుట్టిందని గ్రహించాడు ఆల్ఫారాజు.

"యు షుడ్ నాట్ ఛేంజ్ ఎట్‌లీస్ట్ ఫర్ టు ఇయర్స్!" అన్నాడు ఆల్ఫారాజు.

"యూ టూ!" అంది బీటావాణి.

ఇద్దరూ రెండుసంవత్సరాలు సెక్సు మార్పిడి వద్దనుకున్నారు.

"నో ఇస్యూస్!" అన్నాడు ఆల్ఫారాజు.

"ఐ వాంట్ ఇస్యూస్!" అంది బీటావాణి.

ఇద్దరూ పాకెట్ కంప్యూటర్స్ బయటకు తీసి బయోడేటా ఫ్లాపీలు ఫీడ్ చేసి చూసుకున్నారు. 'ఇస్యూ పాజిటివ్ ... ఇస్యూ పాజిటివ్' అంటూ పిల్లలున్నట్టుగా కంప్యూటర్స్ నుంచి సిగ్నల్స్ వచ్చాయి.

మరో బటన్ నొక్కారు ఇద్దరూ. ప్లానెటరీ ఫోర్సెస్ అండ్ పొజిషన్స్ ఆర్ ఫేవరబుల్ అంటూ జాతకాలు సరిపోయాయని కంప్యూటర్ సూచించింది.

"బాంక్ కార్డ్స్?" అంటూ క్రెడిట్ కార్డులు చెక్ చేసుకున్నారు ఇద్దరూ.

"మీకు పదిలక్షలు ... ప్రభుత్వము ..." గామా రమాదేవి సణిగింది. సంప్రదాయబద్ధంగా పెళ్లిళ్లు చేసుకుని పిల్లలు కనేవారికి ప్రభుత్వం పదిలక్షలు బహుమతి ఇస్తుందన్న విషయం గుర్తుచేసింది గామా రమాదేవి.

"ఫిఫ్టీ లాక్స్ పోయాయిగా!" ఆల్ఫారాజు అన్నాడు. పుట్టినప్పటి నుంచి సెక్సు మార్పిడి లేకుండా పెళ్లి చేసుకుని పిల్లల్ని కనే సహజ స్త్రీ, పురుషులకోసం ప్రభుత్వం ప్రకటించిన బహుమతిని గుర్తుకు తెచ్చుకుంటూ.

"షల్ వి టేక్ పర్మిషన్?" బీటావాణి 'ప్రొఫెసర్ బీటా, ప్రొఫెసర్ ఆల్ఫాల అనుమతి తీసుకుందామా?' అని అడిగింది.

"షిట్!" అన్నాడు ఆల్ఫారాజు.

"ఓహో! ఇద్దరూ మీ సైంటిస్టులను ధిక్కరించాలనుకుంటున్నారా? ట్వంటీ యత్ సెంచురీలో 'లేచిపోవడం' అంటారు!' ' అంది గామా రమాదేవి.

"వాట్ నెక్స్ట్?" అంతవరకూ చోద్యం చూస్తున్న బీటారాణి అంది.

"ఏముందీ ... 'హౌ టు లవ్ అండ్ లివ్ ఇన్ ఫామిలీ' సర్టిఫికెట్ కోర్సు కంప్లీట్ చేసి పెళ్లి చేసుకుంటారు!" గామా రమాదేవి తాపీగా జవాబిచ్చింది.

"యూ ఆర్ లక్కీ, డామీ!" బీటారాణి కళ్లతో అసూయ తొంగి చూసింది.

✱ ✱ ✱

'ఇన్‌స్టిట్యూట్ ఫర్ లవ్ అండ్ ఫామిలీ లైఫ్!' బోర్డు కంప్యూటరైజ్డ్ సిగ్నల్స్‌తో వెలిగిపోతోంది.

ఆల్ఫారాజు, బీటావాణి ఇద్దరూ డైరెక్టర్ ప్రేమమూర్తిని కలిశారు. ప్రేమమూర్తి సిలబస్ వివరించడానికి ముందు టై సర్దుకున్నాడు.

"యు హేవ్ టు సీ ఫిల్మ్స్ ...!" డైరెక్టరు ప్రేమమూర్తి అన్నాడు.

"బ్లూ...?" అన్నాడు ఆల్ఫారాజు.

"ఛ! వెధవా! పశువా! యు హేవ్ టు సీ ట్వంటీయత్ సెంచురీ తెలుగు క్లాసికల్ మూవీస్!

"నిండుకుటుంబం, పండంటి కాపురం, ఉమ్మడి కుటుంబం, పచ్చని కాపురం, భార్యా భర్తల అనుబంధం, ఆలుబిడ్డలు, బడిపంతులు, ఆరాధన, మిస్టర్ పెళ్లాం, తాళి, ఇల్లాలే దేవత, దేవత, తల్లా - పెళ్లామా .... ఎట్సెట్రా ... హండ్రెడ్ మూవీస్!

"యూ హేవ్ టు లిజన్ సాంగ్స్ ... 'నీ సుఖమే నే కోరుకున్నా', 'మనసున మనసై', 'ముస్తఫా ...', 'నీ జీన్సు పాంటు చూసి ...', 'లాలు దర్వాజ...', 'ఆరేసుకోబోయి ...' - అలాంటివి వంద సాంగులు!" అంటూ డైరెక్టర్ ప్రేమమూర్తి వివరించాడు.

"ఫీజు?" అడిగింది బీటావాణి.

"టెన్ థౌజండ్ పర్ మూవీ! థౌజండ్ పర్ సాంగ్! యు కెన్ హేవ్ బాంక్ ఫైనాన్స్ ఆల్సో!" వివరించాడు ప్రేమమూర్తి.

✱ ✱ ✱

పందిట్లో మంగళవాద్యాలు.

రాజ్‌కుమార్ ఉరఫ్ ఆల్ఫారాజు వెడ్స్ వాణిశ్రీ ఉరఫ్ బీటావాణి అన్న బోర్డు ఫంక్షన్ హాలు ముందు వెలిగిపోతోంది.

హోమగుండం చుట్టూ ప్రదక్షిణలు చేశారు రాజ్‌కుమార్, వాణిశ్రీ.

జీలకర్ర, బెల్లం వాణిశ్రీ నెత్తిన పెట్టాడు రాజ్‌కుమార్.

మంగళవాద్యాలు జోరుగా మోగుతున్నాయి.

గవర్నర్ పదిలక్షల చెక్కు అందించాడు. కరతాళ ధ్వనులు మిన్నుమిట్టాయి.

"డామీ! డౌన్ డౌన్!" అన్న బీటారాణి అరుపులు ఆ ధ్వనులలో కలిసిపోయాయి.

P

మీ తల ఒక రాతిబండ కాదుకదా !
అన్ని కెమికల్ షాంపూలు
మీ తలకు పట్టిస్తే ఎలా ?




మృదువైన మీ చర్మాన్ని శిరోజాలని కెమికల్స్‌తో బాధించకండి. షాంపూలయినా, సాధారణ హెర్బల్ పౌడర్‌లయినా ఒకటే. అందుకే మీ శిరోజాలకు, చర్మ సంరక్షణకు కావాలి, సహజ వనమూలికల సద్గుణ సమ్మేళనం - ధరణి ఇందులో వుంది శ్రేష్ఠమైన సపిండస్ ట్రిఫోలియాటిస్.

రూ. 2 లక్షలు బంగారు బహుమతులు గెలుచుకోండి.
1-12-1997 నుండి 31-3-1998 వరకు

DHARANI FILM INDUSTRY
ప్రతి శుక్రవారము రా. గం. 7.00 లకు
ప్రతి సోమవారము మ. గం. 12.30 లకు
జెమిని టి.వి.లో ప్రసారం

ధరణి
* హెర్బల్ పౌడర్ * ఆర్గానిక్ పౌడర్
Mktg. Office : Dharani Forestry & Orchards Limited.
Secunderabad - 500 080, A.P. Ph: 040-7530175 Fax No : 040-7530693
గమనిక: కూపన్స్ లేని స్టాక్ కూడా మార్కెట్‌లో కలదు.
First Time in India FARM TO HOME Eco-Friendly Herbal Powder
PROGRES